
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023





కంటి వెలుగు క్యాంప్‌ను ఎంపీడీవో సందర్శన



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామపంచాయతీ పరిధి కంటి వెలుగు క్యాంప్‌ను ఎంపీడీవో ఎం శంకర్ నాయక్ గురువారం సందర్శించారు. శిబిరానికి వచ్చే ప్రజలకు మంచినీరు, టాయిలెట్స్, ఇతర సౌకర్యాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. క్యాంపు మెడికల్ ఆఫీసర్, సప్న పంచాయతీ సెక్రెటరీ మంజూర్ నవాజుద్దీన్, ఈజీఎస్ ఏపీవో రమేష్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు ఉన్నారు.

9 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

9 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై సజన్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో గురువారం పెట్రోలింగ్ నిర్వహించారు. ఓ ట్రాలీ ఆటోలో 16 బ్యాగుల్లో రేషన్ బియ్యం తరలిస్తున్న భూక్య జలం, భూక్య బద్రును పట్టుకున్నారు. విచారించి బియ్యం పట్టుకొని వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాదయాత్రల జోరు..




- మాటల తూటాల హోరు..
- ఒకవైపు కాంగ్రెస్.. మరోవైపు వైఎస్సార్‌టీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్‌రెడ్డి 'హాత్ సే హాత్ జోడో' అభియాన్ పాదయాత్ర మేడారంలో ప్రారంభించిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అదేరోజు వరంగల్ పశ్చిమ ని యోజకవర్గంలో హన్మకొండ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి పాదయాత్రను ప్రారంభించారు. 4 రోజులుగా ఈ పాదయాత్రలు కొనసాగుతున్నాయి. ఈనెల 8న నర్సం పేట నియోజకవర్గం దుగ్గొండిలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాదయాత్రలు ప్రారంభించగా, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పాద యాత్రను ప్రారంభించారు. ఇదిలా ఉంటే నాలుగైదు రోజులుగా వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వాడివేడి విమర్శ లు, ఆరో పణలతో రాజకీయాలు వేడెక్కాయి. రేవంత్‌రెడ్డి ప్రగతి భవన్‌పై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉంటే వైఎస్ షర్మిల సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాదయాత్రల సందర్భంగా మాటల తూటాలు పేలుతున్నాయి.

రేవంత్‌రెడ్డి పాదయాత్రను ప్రారంభించి కొనసాగిస్తున్న క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో మాత్రమే పాద యాత్రలను ప్రారంభించారు. మిగతా 10 నియోజకవర్గాల్లో పాదయాత్రలు నేతలు చేస్తారా ? లేదా ? అన్న విషయంలో స్పష్టత కొరవడింది. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.



కలసిరాని కాంగ్రెస్ నేతలు

ఏఐసిసి అధ్యక్షు లు మల్లికార్జున్ ఖర్గే పిలుపు మేరకు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ సందేశాన్ని గ్రామాలకు తీసుకు వెళ్లాలని, ఇందులో భాగం గా 'హాత్ సే హాత్ జోడో' అభియాన్ పాదయా త్రలు నిర్వహించాల్సి వుండగా రేవంత్‌రెడ్డి పాదయాత్రను ప్రారంభిం చినా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు ఇందుకు పూనుకోకపోవడం గమనార్హం. షెడ్యూల్ ప్రకారం ములుగు నియోజకవర్గం నుండి రేవంత్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గంలో ప్రవేశించాల్సి వుండగా, షెడ్యూల్ మార్చుకొని నేరుగా మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రవేశించారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దుగ్గొండి మండలంలో పాదయాత్ర ప్రారంభించారు. ములుగు నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి ప్రారంభించిన పాదయాత్ర యావత్తు ఎమ్మెల్యే సీతక్క వెంట నడిచారు.

మహబూబాబాద్‌లో గందరగోళం

మహబూబాబాద్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ నేతలు చిత్తశుద్ధితో కృషి చేయలేదన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇక్కడ మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ ఎక్కువ చొరవ చూపాల్సి వుండేనన్న వాదనలు వినిపిస్తు న్నాయి. ఒకనాడు కాంగ్రెస్ కం చుకోటగా వున్న మహబూ బాబాద్ కంటే డోర్నకల్ నియో జకవర్గంలో పాదయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం గమ నార్హం. ఈ నియోజకవర్గంలో పార్టీ టికెట్‌నాశిస్తున్న మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, డాక్టర్ మురళీనాయక్, బెల్లయ్యనాయక్, సునావత్ రాధలు పాదయా త్రలో పాల్గొన్నా, ప్రజలను సమీకరించడంలో సఫలీ కృతం కాలేకపోయారు. డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట, మరిపెడ మండలాల్లో పెద్ద సంఖ్యలో పాదయాత్రకు హాజరుకావడం గమనార్హం. ఈ నియోజ కవర్గంలో డాక్టర్ రామచంద్రునాయక్, మాలోతు నెహ్రూ నాయక్‌లు ప్రజలను సమీకరించడంలో కృతకృత్యుల య్యారు. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవ ర్గాల మాదిరిగా ఇతర నియోజకవర్గాల్లో నియోజకవర్గం యావత్తు పాదయాత్రలు నిర్వహించకపోవడం గమనార్హం. ఎఐసిసి పిలుపుకు కూడా కాంగ్రెస్ నేతలు కలిసిరాకపోవడం చర్చనీయాంశంగా మారింది.



బీఆర్ఎస్‌పైనే విమర్శలు

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలంలో పాదయాత్రను కొనసాగిస్తున్నారు. సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో పాదయాత్రలో భాగంగా స్థానిక ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పిస్తున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కడియం శ్రీహరి రాసలీలల రాజయ్య అని పిలుస్తారట అంటూ వ్యాఖ్యానించారు. కడియం శ్రీహరిని ఎమ్మెల్యే రాజయ్య ఎన్‌కౌంటర్‌ల శ్రీహరి అని పిలుస్తారట అంటూ నియోజకవర్గంలోని బిఆర్ఎస్‌లోని విభేధాలపై సెటైర్లు వేశారు.



బూరయ్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వెంకటాపురం

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బూరయ్య మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం వంకా రాములు అధ్యక్షతన బూరయ్య సంస్మరణ సభ అలబాకలో జరిగింది. ఈ సందర్భంగా మచ్చా పాల్గొని మాట్లాడారు. ఇక్కడి ప్రాంతంలో బూరయ్య సీపీఐ(ఎం) బలోపేతానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. గిరిజనుల, దళితుల, వెనుకబడిన తరగతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. బూరయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, ఇర్ప శ్రీను, జి కృష్ణ, రాంబాబు, పార్టీ మాజీ మండల కార్యదర్శి యేసురత్నం, బూరయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్

బండా ప్రకాశ్ ఎన్నిక లాంఛనమే..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాశ్ నియమితులు కానున్నారు. గురువారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదయ్యింది. ఈనెల 11న నామినేషన్‌ల దాఖలు, 12వ తేదీన మండలిలో డిప్యూటీ చైర్మన్ ఎన్నిక వుంటుంది. డిప్యూటీ చైర్మన్ పదవికి బిఆర్ఎస్ అధ్యక్షులు, సిఎం కేసీఆర్ డాక్టర్ బండా ప్రకాశ్ పేరును ఖరారు చేశారు.వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన డాక్టర్ బండా ప్రకాశ్ తొలుత రాజ్యసభ ఎంపిగా ఎన్నికయ్యారు. అనంతరం ఎమ్మెల్సీగా నియమితులయ్యారు. ఈ క్రమంలో మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరిగింది. మంత్రి వర్గ విస్తరణ వాయిదా పడుతూ వచ్చిన నేపథ్యంలో ఎట్టకేలకు శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ పదవికి డాక్టర్ బండా ప్రకాశ్‌ను ఎంపిక చేశారు. ఎన్నిక లాంఛనమే కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరో పదవి దక్కింది.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

- టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి పోరా టాలే శరణ్యమని టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అన్నారు. గురువారం పరకాల లోని అమరధామం వద్ద జిల్లా కమిటీ సభ్యులు బొజ్జం స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మత్స్యకారుల మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటికీ మత్స్యకారులు చేపల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నారని అన్నారు. అనేక ప్రయోగాలు వృత్తిపరంగా చేస్తున్నారని అన్నారు. విద్య, రాజకీయ, ఆర్థికంగా మత్స్యకారులు వెనుకబడి ఉన్నారని అన్నారు. హక్కుల సాధనకు, సమస్యల పరష్కారానికి ఐక్యం పోరాడాలని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ .... రాష్ట్రంలో సుమారు 60 లక్షల మత్స్యకార కుటుంబాలు ఉన్నా యన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బొజ్జం స్వామి పరకాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



టీఎంకేఎంకేఎస్ పరకాల మండల కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా పరకాల మండల మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం మండల కమిటీ 18 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరకాల మండల అధ్యక్షులు గా బొజ్జం స్వామి ముదిరాజ్ , కార్యదర్శి గా మోరె కుమారస్వామి ముదిరాజ్ , ఉపాధ్యక్షులు గా ములకలపల్లి బిక్షపతి ముదిరాజ్ , సహాయ కార్యదర్శి కుక్కలా అశోక్ ముదిరాజ్ లను ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకున్నది.



ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- ఉద్యానవనశాఖ జిల్లా అధికారి డి సంజీవరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందొచ్చని జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి సంజీవరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మండ లంలోని నేరేడుపల్లి గ్రామ రైతు వేదికలో ఉద్యాన,వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఇజం విజయ భాస్కర్‌తో కలిసి సంజీవరావు హాజరై మాట్లాడారు. యాజమాన్య పద్ధతులు , ఉద్యానశాఖ అందించే రాయితీ వివరాలు వివరించారు. అనంతరం సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గండ్ర గౌతం రెడ్డి మాట్లా డుతూ జిల్లాలో పెరిగిన భూగర్భ జలాలకు అనుగుణంగా రైతులు పామాయిల్ సాగు చేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ కంపెనీ తరపున అన్ని రకాల అవసరాలను రైతులకు అందిస్తారన్నారు. గతంతో పోలిస్తే రెండు సంవత్సరాల పామాయిల్ సాగు విస్తీర్ణం అధికంగా ఉందన్నారు. దేశ అవసరాలకు సరిపడా పామాయిల్ నూనెను తెలంగాణ రాష్ట్రం సరఫరా చేసే విధంగా ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. మార్కెట్ సదుపాయం ఉండడం వల్ల పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆసక్తి కనబరచాలన్నారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులకు గానీ, మండల వ్యవసాయ అధికారి కి గానీ, ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులు, ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తులు అందించాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్నవారిని క్షేత్రస్థాయి సందర్శన నిమిత్తం అశ్వరావుపేట లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతు క్షేత్రాలలోకి తీసుకువెళ్లి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి సంతోష్ నాయక్, నేరేడుపల్లి వజినపల్లి గొర్లవీడు, సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ కోఆర్డినేటర్‌లు, క్లస్టర్ ఏఈఓ, ఆయిల్ కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌ను కలిసిన

ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

ఫిబ్రవరి 3వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన విషయం విధితమే. గురువారం ఉభయసభలను ఉద్దేశించి అసెంబ్లీ సమావేశాలకు హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్‌ను ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మేడారానికి సందర్శకుల తాకిడి...

- వనదేవతలను దర్శించుకున్న ఆరోగ్యశాఖ అధికారులు

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడా రంలో మినీజాతర (మండమెలిగే) పండుగ ఫిబ్రవరి 1 నుండి 4 వరకు కొనసాగింది. ఫిబ్రవరి 8 న తిరుగువారం పండుగ కూడా ఘనంగా జరిగింది. మినీ జాతర ముగిసి తొమ్మిది రోజులైనా గురువారం కూడా సందర్శకులతో మేడారం కిక్కిరిసిపోయింది. ఇంకా మినీ జాతర వైభవంగా కొనసాగుతోంది. సందర్శకుల రద్దీ రోజురోజుకు పెరుగుతూనే ఉంది. జంపన్న వాగులో పుణ్య స్థానాల ఆచరించి వనదేవతలకు మొక్కలు చెల్లించుకుంటున్నారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలను హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ సతీమణి, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఏటూర్ నాగారం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కోరం క్రాంతి కుమార్, ఫార్మసిస్టు అరుణ్, స్థానిక వైద్యులు, వైద్య సిబ్బంది దర్శించుకున్నారు. వారికి పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యం లో పూజారులు, ఎండోమెంట్ ఈవో ఆధ్వర్యంలో ఎండోమెంట్ సిబ్బంది డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజారులు ఎండోమెంట్ అధికారులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్దబోయిన అరుణ్, మునీందర్ కొక్కెర కష్టయ్య, కాక సారయ్య, కాక కిరణ్, హెల్త్ సూపర్వై జర్ ఖాళీల్, హెల్త్ అసిస్టెంట్ చేల తిరుపతయ్య, ఎండోమెంట్ సిబ్బంది కొప్పుల శ్యామ్, సంపత్, బాలకష్ణ, పూజారులు తదితరులు పాల్గొన్నారు.





బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని, విద్యను బహుజన, బడుగు, బలహీన, మధ్యతరగతి, పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుస్తున్నారని, ఇందులోభాగంగానే బడ్జెట్‌లలో మొండిచేయి చూపించారని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు యాకన్ననాయక్ అర్జున్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన బడ్జెట్‌లో రూ.1.12 లక్షల కోట్లు మాత్రమే విద్యారంగానికి కేటాయిం చారని అన్నారు. గత సంవత్సర బడ్జెట్ కంటే కేంద్ర బడ్జెట్ ఈ సంవత్సరం 7.5 శాతాన్ని పెంచినప్పటికీ విద్యారంగానికి కనీసం ఒక శాతం కూడా మొత్తం బడ్జెట్ నుండి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.19000 కోట్లను మాత్రమే కేటాయించారన్నారు. గత సంవత్సరం కేటాయించిన మొత్తం బడ్జెట్ కంటే ఈసారి 1.3 శాతం పెరిగినప్పటికీ ఆశాజనకంగా నిధులను కేటాయించడం లేదని మండిపడ్డారు. అలాగే విద్యారంగానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. మన ఊరు మనబడి, మనబస్తీ మనబడి ద్వారా పాఠశాలల అభివృద్ధి నిమత్తం పలు పాఠశాలలు ధ్వంసం చేసి అనంతం నిధులు విడుదల చేయక మధ్యలోనే వదిలేశారన్నారు. విద్య సంవత్సరంలో యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాల సక్రమంగా అందజేయలేదని, మధ్యాహ్న భోజన విడ్డేమీల్ వర్కర్లకు బిల్లులను ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదని, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయలేదన్నారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విద్యార్థులు తదితర పాల్గొన్నారు.



పీఏసీఎస్ అవిశ్వాసానికి వేళాయే ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

సహకార సంఘాల పాలకవర్గాలు ఏర్పాటై ఈ నెల 15కు మూడేళ్లు పూర్తికావోస్తోంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘంలో అధికారపార్టీ నేతలకు కొత్త తలనొప్పి మొదలు కానుంది. సహకార చట్టం ప్రకారం మూడేళ్ళ కాలానికి అవిశ్వాసం పెట్టే అవ కాశం ఉండడంతో ప్రస్తుత పాలకవర్గ పీఏసీఎస్ చైర్మన్ ఇటీవల సస్పెండ్ కావ డంతో వైస్ చైర్మన్, చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో వైస్ చైర్మన్‌పై సింగిల్ విండో డైరెక్టర్లు అవిశ్వాస అస్త్రాలను ప్రయో గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాత్రధారులు, సూత్ర ధారులు ఎవరో తెలియాల్సి ఉంది. తాడిచెర్ల పీఏసీఎస్‌లో మొత్తం 13 సింగిల్ విండో డైరెక్టర్లు ఉండగా 2020లో నిర్వహించిన ఎన్నికల్లో బీఆర్ఎస్ 7, కాంగ్రెస్ 6 డైరెక్టర్లు గెలిచి అధికార పార్టీ నుంచి చైర్మన్‌గా చెప్యాల రామారావు, వైస్ చైర్మన్‌గా మల్కా ప్రకాష్‌రావు ఎన్నికయ్యారు. ఇటీవల కొండంపేట గ్రా మానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ నార సారయ్య అనారోగ్యంతో మృతి చెందగా, మూడు నెలల క్రితం అవినీతి ఆరోపణలపై చైర్మన్ పదవి నుంచి రామారావు సస్పెండ్ అయ్యారు. దీంతో వైస్ చైర్మన్‌గా ఉన్న మల్కా ప్రకాష్‌రావుకు చైర్మన్‌గా అధికారులు బాధ్యతలు అప్పజెప్పారు. ఈ క్రమంలో అవిశ్వా సానికి సమయం రావడంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ పోటాపోటీగా ఉన్నాయి. అయితే 13 సింగిల్ విండో పదవులకు ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. 6 గురు డైరెక్టర్లు మద్దతుతో చైర్మన్ అయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం కాగ్రెస్ డైరెక్టర్లు 5గురు ఉండగా, బీఆర్ఎస్‌కు చెందిన వారు 6గురు ఉన్నట్లు తెలుస్తోంది.

విభజన హామీలను విస్మరించిన కేంద్రం ప్రభుత్వం

- ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి మార్చి 17 నుంచి మహా పాదయాత్ర
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



కేంద్ర బీజేపీ ప్రభుత్వం విభజన చట్టాలను విస్మ రించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొము రయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలో పొందుపర్చిన హామీలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ లాంటివి ఒక్కటి నెరవేర్చలేదని ఆరో పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధికై మార్చి 17 నుండి ఏప్రిల్ 17 వరకు సుమారు 30 రోజుల వరకు సిపిఐ మహా పాదయాత్రను నిర్వ హి స్తున్నట్టు తెలిపారు. బయ్యారం నుండి ప్రారంభమై ఏప్రిల్ 17న హైదరాబాద్‌లో ముగిసి ముగింపు సభ ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 పార్లమెంటులో చట్టం చేసిందని అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావాల్సిన పరిశ్రమలు ఉద్యోగాలు సమగ్ర అభివృద్ధికై పాదయాత్రలో చర్చించనున్నట్టు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్థాపించవలసిన ఫ్యాక్టరీలను బిజెపి పాలిత రాష్ట్రాలకు తరలించిన బీజేపీని ప్రజా ఉద్యమాల ద్వారా ఎండగట్టాలని అన్నారు. భూపాలపల్లి బొగ్గు గనుల ప్రైవేటీకరణ, హైదరాబాద్ హనుమకొండ పారిశ్రామిక కారిడార్, పోడు రైతులకు పట్టాలు వంటివాటితోపాటు రాష్ట్రాలకు రావలసిన వాటాపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు డబుల్ బెడ్ రూమ్ దళిత బంధ వంటి సమస్యలపై పోరాడుతున్న ప్రజలపై అణచివేత చర్యలు కాకుండా అమలు చేసే చర్యలు తీసుకోవాలన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలుకై ప్రజలను సమీకరించి సుమారు 700 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6 పెద్ద మహాసభలు నిర్వహి స్తామన్నారు. ప్రజలందరూ మద్దతు తెలిపి అన్ని రకాల ఆర్థిక సహాయ సహకారాలు అందించి జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, సీపీఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, భూపాలపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ మోటపలుకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చేపలకు నష్టపరిహారం చెల్లించి మత్స్యకారులను ఆదుకోవాలి

- మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మండలంలోని శివుని పల్లిలోని ఊరకుంటలో చెడు వ్యర్థాలు పోయడం వల్ల నీరు కలుషితమై చేపలు చనిపో యాయని, చనిపోయిన చేపలకు నష్టపరిహారం చెల్లించి మత్స్యకారులను ఆదుకోవాలని తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మత్స్యకార్మికులతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధి ఊరకుంటను సంద ర్శించి మాట్లాడారు. గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ లో పోయాల్సిన చెడు వ్యర్థాలను ఊరకుంటలో పోయడం వల్ల నీరు కలుషితమై సుమారు 3 క్వింటాళ్ల చేపలు చనిపో యినట్టు తెలిపారు. ఎంపీడీవో స్పందించి చెడు వ్యర్థాలను తొలగించి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చొప్పరి బిక్షపతి, శివునిపల్లి సొసైటీ మాజీ కార్యదర్శి చిక్కుడు రమేష్, సొసైటీ సభ్యులు కొండ వేణు, కుంభం ఉపేందర్, చెన్నూరు వేణు, గుండ్లపల్లి రాజు, పరిష కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ఎంపీఓ విక్రమ్‌కుమార్


నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామాల్లో పారిశుధ్యం పట్ల పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవని ఎంపీఓ విక్రమ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మండలంలోని వల్లేంకుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఆధ్వ ర్యంలో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రా మంలో నర్సరీ, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, ఎవెన్యూ ప్లాంటేషన్, జీపీ రికార్డులు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, పశు వైద్యాశాలలు, ఆరోగ్య ఉపకేంద్రం, మంచినీటి వాటర్ ట్యాంకులను విస్తృతంగా పర్యవేక్షించారు. జీపీ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ఇంటింటా తిరుగుతూ అవగాహన కల్పించాలన్నారు. తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ చేసి ఎరువుగా తయారు చేసి విక్ర యించడం ద్వారా జీపీ వనరులను పెంచాలని సూచిం చారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
జయశంకర్-భూపలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023





మహాశివరాత్రి ఏర్పాట్లపై నేడు సమీక్ష

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో ఈనెల 17, 18 19 తేదీలలో జరిగే మహా శివరాత్రి సందర్భంగా సంబంధిత ఏర్పాట్ల గురించి నేడు కాళేశ్వరంలో సమీక్ష సమావేశం ఉంటుందని దేవస్థానం ఈవో ఎస్ మహేష్ ప్రకటనలో తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

అన్నారంలో 'కంటి వెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సర్పంచ్ వేమూనూరి రమాదేవి -శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య ప్రారంభించారు. కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి సుస్మిత, ఎంపీడీఓ శంకర్ నాయక్, ఏపీఓ రమేష్, కార్యదర్శి మంజూరుద్దీన్, కారోబార్ రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యులు, ఐకేపీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

ఆదివాసి నిర్మాణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొర్సా నరసింహమూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు

నవతెలంగాణ - ములుగు

పునర్ పరిశీలనకు వచ్చిన పోడు దరఖాస్తుల ఫారం పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని, సరి చేసి సాగుదారులందరికి హక్కుపత్రాలు ఇవ్వాలని ఆదివాసీ నవనిర్మాణ రాష్ట్ర అధ్యక్షులు బర్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా నరసింహమూర్తి, సంఘం కార్య నిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు వాసం నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం వెంకటాపురం వాజేడు మండలాలకి చెందిన పోడు రైతులు ములుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో 1750 పోడు దరఖాస్తులు చేసుకోగా కేవలం 70 మందికి మాత్రమే అర్హత లభించిందని అన్నారు. ఇది పూర్తిగా అధికారుల తప్పిదమని అన్నారు. బర్లగూడెం గ్రామపంచాయతీలో 170 మంది దరఖాస్తులు చేసుకుంటే మొదట విడతలో 12మందిని సెలెక్ట్ చేశారని, మిగతా 158 దరఖాస్తులను ఎందుకు పునర్ పరిశీలనకు జిల్లా కమిటీకి పంపలేదని ప్రశ్నించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం మూడు సార్లు ఒక దరఖాస్తు దారుడు అప్పీల్ చేసుకొనే వెసులుబాటు ఉందని తెలిపారు. పునర్ పరిశీలన దరఖాస్తు ఫారంలో దరఖాస్తుదారునికి నష్టం వాటిల్లే విధంగా 2005 తర్వాత సాగులో ఉన్నామని రాసి ఉందని తెలిపారు. దీన్ని తక్షణమే తొలిగించాలి అన్నారు. 2005 తర్వాత సాగులో ఉంటే అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఎలా ఇస్తారని, ఇది కుట్రపూర్వకంగా ఉందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సాధారణ గ్రామసభలకు తావు లేదని కేవలం పేస గ్రామసభలు మాత్రమే పెట్టాలని తెలిపారు. పోడు భూముల దరఖాస్తులు పునః పరిశీలన పెసా గ్రామ సభ ద్వారా మాత్రమే జరగాలని డిమాండ్ చేశారు. కానీ అధికారులు పెసా గ్రామసభలు నిర్వహించడం లేదన్నారు. అధికారులే రహస్యంగా లబ్దిదారుడికి ఇంటికి వెళ్లి మోసపూరితంగా సంతకాలు తీసుకుంటున్నారని ఆర్డీవో రమాదేవికి తెలిపారు. వెంకటాపురం, వాజేడు మండలాల్లో పెసా గ్రామసభ పెట్టి దరఖాస్తుల స్వీకరించాలని కోరారు.సర్వే చేయని పోడు భూములను తక్షణమే సర్వే చేయాలని, సాగులో ఉన్న వార అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ఆర్డిఓ రమాదేవిని కోరడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్ట్ చట్టాలకు అనుగుణంగా పెసా గ్రామసభ ద్వారా పునః పరిశీలన దరఖాస్తులను స్వీకరించే విధంగా, పోడు రైతులు కోరిన విధంగా అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ మిచ్చా వెంకటరమణ, వెంకటాపురం, వాజేడు మండలాల పోడు రైతులు పాల్గొన్నారు.





పట్టుదల, నిరంతర శ్రమే..

• విజయానికి సోపానాలు : మాజీ మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ - ములుగు

పట్టుదల, నిరంతర శ్రమలే విజయానికి సోపానాలని మున్సిపల్ మాజీ చైర్మన్ భూక్యా దేవ్ సింగ్ అన్నారు. ములుగు నియోజకవర్గంలో రెండో విడత కార్యక్రమంలో భాగంగా గురువారం ఏటూరునాగారం, రామన్నగూడెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతుల సురేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ఆల్ఇన్‌వన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సంవత్సరం కూడా పది పరీక్షల్లో 10/10 జీపీఏ వచ్చేలా కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు అన్నారు. అనంతరం దేవ్ సింగ్ మాట్లాడుతూ.. గత సంవత్సరం నుంచి విద్యవైద్య పర్యావరణం అనే బృహత్తరమైన కార్యక్రమాలను ఎంచుకొని ముందుకు వెళుతున్నామన్నారు. అనంతరం స్టడీ మెటీరియల్‌తో పాటు నూతన సంవత్సరం-2023 క్యాలెండర్లను అందజేశారు. సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు జెట్టి సుభాష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించాలి

• జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో క్లస్టర్, డివిజన్ వారీగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 2022-23కు గాను 5 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 487 రైతులకు చెందిన 1529 ఎకరాలలో మొక్కలు నాటినట్టు అధికారులు వివరించారు. గతంలో నిర్వహించిన సమావేశంలో ఆయిల్ పామ్ సాగు పెంపు లక్ష్యాలను నిర్దేశించుకున్నామని, ఎంత మంది రైతులను కలిసి వారికి అవగాహన కల్పించారని, ఎంతమంది సుముఖంగా ఉన్నట్లు గుర్తించారు, ఎంత మంది రైతులు ముందుకు వచ్చారనే వివరాలను క్లస్టర్ల వారిగా కలెక్టర్ ఆరా తీశారు. ఆయిల్ పామ్ సాగుతో నాలుగు సంవత్సరాలలో ఆదాయం కోల్పోకుండా అంతర్గత పంటలు వేసి ఆదాయం పొందవచ్చన్నారు. ప్రభుత్వం ఎకరానికి రైతు బంధుకు అదనంగా సంవత్సరానికి రూ.4200 సబ్సిడీ అందిస్తుందన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న 3500 ఎకరాలలో మార్చి చివరి నాటికి ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటేలా వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలని ఆదేశించారు. మార్చి చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే మొక్కలకు డీడీ చెల్లించిన రైతుల నుంచి, డ్రిప్ కోసం సైతం డిడి తీసుకోవాలని, నూతనంగా ముందుకు వచ్చే రైతుల నుంచి డీడీ లు సేకరించాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు వీలుగా సబ్సిడీ పై డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తారన్నారు. జిల్లాలో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారుల ద్వారా సేకరించిన దరఖాస్తులను ఉద్యాన శాఖ అధికారులు తీసుకొని మొక్కలకు సంబంధించిన రైతు వాటా డీడీలు సేకరించాలన్నారు. ఇప్పటి వరకు డీడీలు అందించిన రైతులకు వెంటనే పరిపాలన సంబంధిత మంజూరు చేసి, మొక్కలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో సుమారుగా 1500 ఎకరాలలో గుర్తించిన రైతుల వివరాలను సంబంధిత ఉద్యాన శాఖ అధికారులకు అందించవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని క్లస్టర్లలో నిర్మించిన రైతు వేదికల్లో ఆయిల్ పామ్ సాగు సంబంధించి విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు కల్పించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, ఏఓలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



నేనే ఫ్లోర్ లీడర్ ను : గంగరబోయిన మల్లేశం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ప్రోటోకాల్ ప్రకారము పార్టీ తరపున ప్రస్తుత డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డిచే నియమించబడ్డ తానే జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ను అని 24 వ వార్డు కౌన్సిలర్ గంగారబోయిన మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ తరపున ఇరువురు ఫ్లోర్ లీడర్లు లేరని, చైర్పర్సన్ గానీ కమీషనర్ కానీ ఏర్పాటు చేసే సమావేశాలకు తాను ఒక్కడినే హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



వందేమాతరం ఫౌండేషన్ అభినందనీయం

• పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి

నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యార్థుల టాలెంట్లను వెలికి తీసి వారిని గుర్తించి పారితోషికాలు ఇవ్వడంతో పాటు సమాజానికి చాటి చెప్పడంలో వందేమాతరం ఫౌండేషన్ వారిని అభినందించదగ్గ విషయమని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల ఎస్ఎస్‌సి టాలెంట్ టెస్టులు నిర్వహించగా జిల్లా స్థాయిలోనే మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని బుసరాజు ప్రియ ప్రథమ స్థానం సాధించాడన్నారు. సదరు విద్యార్థినికి వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.6000 విలువైన సైకిల్‌ని అందించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కస్తూర్బా పాఠశాలకు బెంచీలు అందజేత

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి గండ్ర మోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ (జీఎంఆర్ఎం) ఆధ్వర్యంలో గురువారం సుమారు రూ.3లక్షల విలువగల బెంచీలను ట్రస్టు నిర్వాహకులు, జీఎంఆర్ఎం ట్రస్టు ఛైర్మన్ గండ్ర గౌతమి రెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ కలిసి పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, కోఆప్షన్ సభ్యులు ఎండీ రాజ మహమ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య, తౌటం నవీన్, కొత్తూరి రాజిరెడ్డి, పుల్లూరి సతీష్, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, చిలుమాల రమణాచారి, గుండా రవీందర్, బుర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

• స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



నియోజక వర్గ అభివద్ధికి సహకరించాలని కోరుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య గురువారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివద్ధికి శాఖా పరమైన నిధులు మంజూరు చేసి, తోడ్పాటు అందించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్, చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, చిల్పూర్ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు , నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రంగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



24 గంటల 3 ఫేస్ కరెంట్ సరఫరా చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

కరెంటు కోతలతో రైతులకు తీవ్ర కష్టాలు రైతులకు 24 గంటల 3 ఫేస్ కరెంట్ సరఫరా చేయాలని అసెంబ్లీ వద్ద గురువారం ప్లకార్డులతో సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క మాజీ మంత్రి, ఏఐసీసీ సెక్రెటరీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే జగ్గారెడ్డి ,ఎమ్మెల్యే సీతక్క నిరసన తెలిపారు.



పేద కుటుంబానికి అండగా బి శ్రీకాంత్

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన బబ్బూరి శ్రీకాంత్ పేద కుటుంబానికి అండగా నిలిచి తనవంతు సహాయాన్ని అందజేస్తూ సామాజిక సేవాలతో పాటు ఆర్థికంగా సహయమందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. ఇందులో భాగంగానే లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన గడ్డం రాజమణి-మహేంద్రల కుమార్తె కల్పన వివాహానికి పుస్తెమట్టేలను అందజేసి తన వంతు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్దమడూర్ నాయకులు ఆకవరం పెద్దారెడ్డి, ఎంపీటీసీ పానుగంటి గిరి, కారుపోతుల సత్తయ్య, బబ్బూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



డీటీఎఫ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో....

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలం పంకన గ్రామంలో కస్తూర్బా హాస్టల్ కు గురువారం డీటీఎఫ్మ లయన్స్ క్లబ్ సహకారంతో 15 కుర్చీలను ఎంపీపీ బుచ్చమ్మ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా బాధ్యులు మడక మధు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కస్తూర్బా హాస్టల్ లో 10/10 జీపీ సాధించిన వారికి ప్రతి ఒక్కరికి రూ.5000 ఆర్థిక సాయం చేస్తామని హామీనిచ్చారు. ఎంపీపీ బుచ్చమ్మ మాట్లాడుతూ హాస్టలకు సీసీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు తిరుపతి రెడ్డి, సారంగపాణి, సంపతి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి



పీఆర్‌టీయూ ఆవిర్భవించి నేటికీ 52 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని తేజస్వి గాంధీ కాలేజ్ ఆవరణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి సంఘ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఉపాధ్యాయుల ఆత్మ గౌరవం కొరకు ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాద్ ప్రాంతానికి చెందిన సంఘ ఫౌండర్ అధ్యక్షులు కీ"శే" సామల యాదగిరి స్థాపించిన పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం 1971 ఫిబ్రవరి 9 నుండి అంచలంచలుగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనేక హక్కులను సాధించుకున్న సంఘం పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ సంఘం అని, నేడు ప్రభుత్వ ఉపాధ్యాయులు పొందుతున్న అన్ని హక్కులను సౌకర్యాలను పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులకు సాధించి పెట్టిన ఘనత పీఆర్టియు దేనని అన్నారు. సుమారు 75 వేల ఉపాధ్యాయుల శాశ్వత సభ్యత్వం కలిగి ఉపాధ్యాయ సంఘాలకు దశ దిశను నిర్దేశిస్తున్న ఏకైక సంఘం పీఆర్టియు అని వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో సంఘం ప్రభుత్వంతో చాకచక్యంగా వ్యవహరిస్తూ అనేక అపరిచిత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని సంఘ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుసుమ కష్ణమోహన్, తంగేళ్ల రాజిరెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు బిల్లా విజయ జిల్లా కార్యవర్గ సభ్యులు సందే శ్రీ బాబురావు, స్వామి, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొండపర్తి హరిప్రసాద్, బాధ్యులు రమేష్ వసుదప్రియ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్ళ భద్రయ్యకు పలువురి పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాతృమూర్తి వెంకటమ్మ మరణించింది. ఆమె కుమారులు భద్రయ్య, అతని సోదరుడు రవిని కుటుంబ సభ్యులను గురువారం పలువురు నేతలు పరామర్శించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్, ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్, ములుగు మండల అధ్యక్షులు శాగంటి రమేశ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత పాలకుర్తి సూరయ్య, దొమ్మటి రాజు, సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జంపాల రవీందర్, సీపీఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, కేశవాపూర్ సర్పంచ్ కొయ్యల జయలక్ష్మి భద్రయ్య, ఎన్హెచ్ఆర్సి ములుగు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌నాయక్ పరామర్శించారు.



నేటి నుంచి బీజేపీ శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాలు : భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ - ములుగు

నేటి నుంచి 25 వరకు ములుగు జిల్లాలో 88 కేంద్రాల్లో బీజేపీ శక్తి కార్యాలయం సమావేశాలు నిర్వహిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి తెలిపారు. ములుగు జిల్లా పార్టీ కార్యలయంలో గురువారం సమావేశం ఏర్పాటు చేసి భాస్కర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పాలన అంతం చేయడానికి గ్రామ గ్రామాన బహిరంగ సభలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఉద్యమకారుల ఆశయాలను నట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంతో నిర్మాణమైన జాతీయ రహదారులు తప్ప మిగతా రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. ధరణి పేరుతో రైతుల్ని గోస పెడుతున్నారని అన్నారు. కేంద్ర నిధుల్ని దారి మళ్లిస్తూ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఉప ఎన్నికలు వచ్చిన నియోజకవర్గాల్లో మాత్రమే అభివద్ధి పనులు చేస్తూ స్వార్థపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో ల్యాండ్, ఇసుక తదితర మాఫియాలన్నింటిలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంతో సహా మంత్రుల ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకుల ప్రత్యక్ష ప్రమేయం ఉందన్నారు. అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, తెలంగాణ పాలసీ రీఛార్జ్ ఇంచార్జి భూక్య రాజునాయక్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, ములుగు మండల నాయకులు బైకని మహేందర్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే ఏకైక సంఘం పీఆర్టీయూ

• జిల్లా అధ్యక్షా, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, యాకూబ్‌రెడ్డి

నవతెలంగాణ - ములుగు



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే ఏకైక సంఘం పీఆర్టీయూ అని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దేవులపల్లి సత్యనారాయణ, వేం యాకూబ్‌రెడ్డి తెలిపారు. పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలేసి వేడుకలు ప్రారంభించారు. సంఘం పతాక ఆవిష్కరణ అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి వారు ప్రసంగించారు. 1971 లో ఫిబ్రవరి 9 న ప్రారంభించబడిన సంఘం యాభై సంవత్సరాల కాలంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక జిఓలను తెచ్చిందని గుర్తుయ చేశారు. భవిష్యత్తులో అనేక జిఓ లను తెచ్చేది కూడా పీఆర్టీయూ సంఘమేనని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పిఆర్సి 30 శాతం ఫిట్మెంట్, ఈహెచ్ఎస్ కార్డ్స్ , ట్రాన్సుర్స్, ప్రమోషన్స్ అన్ని పీఆర్టీయూ ద్వారానే సాధించబడ్డాయని అన్నారు. అనంతరం జిల్లాలోని తొమ్మిది మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో కలిపి 7 గురు విశ్రాంత ఉపాధ్యాయులు సున్నం రాజిరెడ్డి, సుంకరి సంపత్,అజ్మీర సమ్ములు,బాసాని రామ్మూర్తి, మిద్దమీది సాంబయ్య,ఎండి కుతుబుద్దీన్, చాగర్ల ఐలయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు చెరుకుల ధర్మయ్య ,సానికొమ్ము ముకుందరెడ్డి, గోవిందరావుపేట అధ్యక్షులు కణతల నాగేశ్వర్ రావు,ప్రధానకార్యదర్శి పాడ్య తులసీరాం, ములుగు మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, వెంకటపూర్ మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, ప్రధానకార్యదర్శి అనిచెర్ల రాజయ్య, తాడ్వాయి ప్రధానకార్యదర్శి తాటి దేవి వరప్రసాద్,ఏటూర్ నాగారం ప్రధాన కార్యదర్శి లయీమ్ పాల్గొన్నారు.

రైతులకు కాన్సెంట్ అవార్డు ఇవ్వాలి : శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

రైతులకు కాన్సెంట్ అవార్డు ఇవ్వాలని మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అసెంబ్లీలో గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆచప మాట్లాడుతూ చిన్న కాలేశ్వరంకు సంబంధించి నాడు ల్యాండ్ అక్విజేషన్‌లో అనేక మంది భూములు కోల్పోవడం జరిగిందన్నారు. వారికి ఇప్పటివరకు నష్టపరిహారం రాలేదన్నారు. మూడు బ్యారేజ్‌లకు సంబంధించి నీరు వస్తున్న సందర్భంలో బ్యాక్ వాటర్ వలన అనేక భూములు సబ్మార్జ్ అవుతున్న తరుణంలో వాటి అన్నింటిని తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంథని ,కాటారం ,మహాదేవ్ పూర్ మండలంలోనీ అనేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. ముంపునకు గురవుతున్న గ్రామాలకు సంబంధించిన రైతు సోదరుల భూములు తీసుకొని జనరల్ అవార్డు కాకుండా కన్సెంట్ అవార్డు సంబంధించి ఆ భూములను తీసుకొని వారికి న్యాయం చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



చిల్పూర్ మండల కేంద్రంలో శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డిని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఆలయ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు తో కలిసి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈమేరకు ప్రసిద్ధి గాంచిన బుగులు వెంకన్న ఆలయ చరిత్ర, రాష్ట్ర మంతటా వ్యాప్తి చెందుతుందని, రెండో తిరుపతిగా మరింత ప్రఖ్యాతి పొందుంతుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు అయ్యేట్లుగా చొరవ చూపాలని, అలాగే నియోజక వర్గంలోని ఆలయాలను తీర్చిదిద్దేందుకు కషిచేయాలని కోరినట్లు తెలిపారు.





ఉర్సు దర్గా ఉత్సవాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ

ఉర్సు కరీంబాద్‌లోని మాశుక్ ఏ రబ్బాని రెహమతుల్లా 467 వ ఉర్స్ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉర్సు దర్గా పీఠాధిపతి నవీద్ బాబా పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలోని ఉర్సులోని మాశోక్ ఏ రబ్బాని రహమతుల్లా అలై దర్గా ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను దర్గా ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13న సాయంత్రం ఐదు గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయని రాత్రి రెండున్నర గంటలకు పవిత్ర గంధం ఊరేగింపు జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉబేద్ బాబా కార్పోరేటర్ పూరా?న్, తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ అసోసియేషన్ చైర్మన్ జబ్బర్, చాంద్ పాషా, మసూద్ ,అహ్మద్ ఖాన్, కదరాలి, మగ్దుం ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



నవతెలంగాణ-హన్మకొండ

కాజీపేట మండలం దర్గా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దుబ్బాక వేణుగోపాల్ (52) గురువారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. కాజీపేట మండల టీఎస్ యుటిఎఫ్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వేణుగోపాల్ ఆకస్మికమరణం పట్ల టీఎస్‌యుటిఎఫ్ హనుమ కొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, పెండెం రాజు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు, కోశాధికారి డి కిరణ్ కుమార్ ,మరియు జిల్లా కార్యదర్శులు శశిధర్ రెడ్డి, లింగారావు కాజీపేట మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే సదానందం రాజేంద్రప్రసాద్ సంతాపం తెలియజేశారు. వేణుగోపాల్ మతి టీఎస్ యుటిఎఫ్ తీరని లోటు అని అన్నారు.

అదనంగా యూనిట్లు కేటాయించాలి : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

మైనారిటీ కార్పొరేషన్ రుణాలు పొందేందుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి అదనంగా 500 యూనిట్లు కేటాయించాలని కోరుతూ గురువారం ప్రభుత్వ చీఫ్ విఫ్, దాస్యం వినయ్‌భాస్కర్ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. పశ్చిమనియోజకవర్గంలో మైనార్టీల సంఖ్య అధికంగా ఉన్నందువలన అదనపు యూనిట్లను కేటాయించి వారి అభివద్ధికి దోహదపడాలని ఆయన మంత్రి విజ్ఞప్తి చేశారు,అదేవిధంగా కలెక్టర్ ద్వారా సిఫారసు చేయబడి పెండింగ్‌లో ఉన్నటువంటి 350 దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని మంత్రి కోరారు,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయబడుతున్న రుణాల ద్వారా మైనార్టీలకు స్వయం ఉపాధి లభిస్తుందని తద్వారా మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే మైనారిటీలకు సరైన న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండీ.నయిమోద్దీన్ పాల్గొన్నారు.

భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు : సీఐ



నవతెలంగాణ-కాశిబుగ్గ

తప్పుడు పద్ధతుల ద్వారా, బెదిరింపుల ద్వారా భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఇంతేజర్ గంజ్ మల్లేష్ హెచ్చరించారు. కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన యాదగిరి అనే వ్యక్తి తప్పుడు మార్గాల ద్వారా భూ కబ్జాకు ప్రయత్నం చేయగా గురువారం ఇంతేజార్‌గంజ్ పోలీసులు అరెస్టు చేశారు. సిఐ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన సయ్యద్ అసద్ (దివ్యాంగుడు) అనే వ్యక్తి తన పూర్వీకుల నుండి దాదాపు 40 సంవత్సరాలుగా ఉంటున్న ఇంటిని, ఖాళీ స్థలాన్ని (మొత్తం 250 గజాలు) అదే ప్రాంతానికి చెందిన రామ యాదగిరి అనే వ్యక్తి కబ్జా చేయాలనే ఉద్దేశంతో సంబంధంలేని తప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చేయించుకొని ఇంటిని, స్థలాన్ని ఖాళీ చేయాలని సయ్యద్ అసద్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడు. అసద్ వినకపోయే సరికి కోర్టులో కేసు వేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. కోర్టులో సరైన ఆధారాలు లేనందువల్ల యాదగిరి వేసిన కేసు కొట్టుడుపోయింది. అయినప్పటికీ తనతో సెటిల్మెంట్ కు రావాలని యాదగిరి అసద్‌ను బెదిరింపులకు గురిచేశాడు. దీనితో బాధితుడు అసద్ ఇంతేజర్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు తప్పుడు డాక్యుమెంట్ ద్వారా భూమిని కబ్జా చేయాలని చూసిన నిందితుడు యాదగిరి ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

ఏసీపీ గిరికుమార్‌కు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఏసీపీగా బాధ్యతలు నిర్వర్తించి హైదరాబాదుకు బదిలీపై వెళ్తున్న ఏసిపి గిరికుమార్ కలకోటకు తవక్కల్ ట్రస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ జబ్బర్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. గురువారం ఏసీబీ కార్యాలయంలో ఏసిపి రిలీవ్ అయినా సందర్భంగా ఆయనను కలిసి పూలమాలలు వేసి ఘనంగా వీడ్కోలు ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసిపి గిరి కుమార్ సేవలు మరువలేనివని ఆయన వరంగల్ నగర ప్రజలకు ఎంతో సేవలు చేశారని అలాగే హైదరాబాదులో మరింత పేరు తెచ్చుకోవాలని ఆశించారు ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ముస్లిం పెద్దలు ఎండీ.చాంద్ పాషా, అహ్మద్, అమీర్, ఎండీ ఖలీం, సాలర్ అజీమ్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి



నవతెలంగాణ-కాజీపేట

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కాజీపేట తహసిల్దార్ కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కిరణ్ కుమార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రాజా మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని గతంలో వాగ్దానం చేసిందని ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కాజీపేట మండలంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయని అట్టి భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. దళిత కుటుంబాల అభివద్ధికి దళిత బంధు అమలు చేయాలని, దళిత బంధు పథకం దుర్వినియోగం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోల్కొండ కుమార్, మండల నాయకులు మాతంగి పౌలు, అమూల్య, నిరంజన, స్వరూప, సమ్మయ్య, రవి, స్రవంతి, స్వర్ణలత, మేర, ఉల్లాస, లక్ష్మి, ఉమా, భాగ్య, శాంత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

టీజీవో రాష్ట్ర కార్యదర్శిగా కోలా రాజేష్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఉద్యమ కాలంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులుగా, కోఆర్డినేటర్‌గా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా సేవలందించి ఇటీవల గెజిటెడ్ అధికారిగాపదోన్నతి పొందిన సందర్భంగా, రాజేష్‌కుమార్‌గౌడ్‌కు ఉద్యోగుల సమస్యలపై గల అవగాహనను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించాలని నిర్ణయించి నేడు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేశారు. నియామక పత్రాన్ని టీజీవో రాష్ట్ర అధ్యక్షురాలు వి.మమత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ , హైదరాబాద్ లోని టీజీవో భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీవో కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్‌రావు సమక్షములో అందజేశారు. ఈ సందర్భంగా కోలా రాజేష్ కుమార్ తనకు టీజీవో రాష్ట్ర కార్యదర్శి పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మమత , కార్యదర్శి సత్యనారాయణ , వరంగల్ ఉమ్మడి జిల్లా టీజీవోస్ కో-ఆర్డినేటర్ జగన్ మోహన్ రావు, టీజీవో మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరిటాల సుబ్బారావు , వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ,జిల్లా నాయకులకు కతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాసంఘాల ధర్నాకు కదిలిన మండల వ్యకాస



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరు నుండి గురువారం హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో వ్యవసాయ కూలీలు కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వ్యవసాయ కూలీలు, కార్మికులు పట్టణ ప్రాంతాలకు ఉపాధి కొరకు వలసలు పోతున్నారు, ఇంటి అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులతో సతమతమవుతూ జీవనం కొనసాగిస్తున్నారు, గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు,స్థలం ఉన్నవారికి ఇంటినిర్మాణానికి రూ.5 లక్షలు సహాయం, స్థలం లేని వారికి స్థలం కేటాయించి రూ.5లక్షల సహాయం,డబల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు కేటాయించాలనీ. కేటాయింపు పారదర్శకంగా జరగాలనీ,పోడుభూముల సర్వే పారదర్శకంగా జరగాలని , డిమాండ్లతో ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపుమేరకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నాకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం వేలేరు మండల కమిటీ అధ్యక్షులు బాణాల సుధాకర్, కార్యదర్శి వేల్పుల రవి, మంజుల, మధురవేని, పరిమళ, శంకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తూర్పును వీడినందుకు పశ్చాతాప పడుతున్నాం



- కేసీఆర్ మాయ, గారడి మాటలు నమ్మకండి
  మాజీ మంత్రి కొండా సురేఖ
- సురేఖను భారీ మెజార్టీతో గెలిపించాలి : కొండా మురళీ
- తూర్పులో హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-కాశిబుగ్గ

పరకాలకు చెందిన కొంతమంది నాయకులు తప్పుడు సలహాలు ఇవ్వడం వల్లనే గత ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం వీడి పరకాలలో పోటీ చేశానని అందుకు తాముఎంతో పశ్చాత్తాప పడుతున్నానని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12,13వ డివిజన్‌లలో కొండా సురేఖ ఆత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర చేపట్టారు. ముందుగా దేశాయిపేటలోని బొడ్రాయి వద్ద మాజీఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కాంగ్రెస్ యువనాయకురాలు కొండా సుస్మితపటేల్‌లతో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. తూర్పు ప్రజల దశాబ్దాల కోరిక అండర్ బ్రిడ్జి, రైల్వే ఫ్లైఓవర్ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఇచ్చే డబ్బులను తీసుకొని మోసపోవద్దని కోరారు. కెసిఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. కెసిఆర్ ఇచ్చిన రోడ్లపై నడవ వద్దంటున్న టిఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలోఎందుకు ఉండాలని ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు, అక్రమ వసూళ్లు తప్ప ప్రజల బాధలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. టిఆర్ఎస్ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ ఇప్పుడు టిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోబోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదలకు అపన్నహస్తం అందించే పార్టీ అని అన్నారు. దేశం కోసం ఇందిరా, రాజీవ్ గాంధీలు ప్రాణాలు అర్పిస్తే యువనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలను ఒక్కటి చేసేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ తమపై తూర్పు ప్రజలు చూపించేది అసలైన ప్రేమ అని, గతంలో కొంతమంది రాంగ్ గైడెన్స్ ఇవ్వడం వల్లనే పరకాలకు వెళ్లానని అన్నారు. గతంలో మాదిరిగానే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తూర్పు నుండి కొండాసురేఖను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. యువ నాయకురాలు కొండ సుస్మిత పటేల్ (చిట్టక్క) మాట్లాడుతూ తూర్పు ప్రజలకు తమ కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, కొండా దంపతులు కార్యదక్షిత కలిగిన నాయకులని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కొండా సురేఖను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్, మడిపల్లి కృష్ణ, మీసాల ప్రకాష్, కూరతోట సదానందం, సిద్ధం రాము, చిప్ప వెంకటేశ్వర్లు, చింత శ్రీధర్, బొట్ల ప్రసాద్, దాసరి రాజేష్, గిరిగిరి పుష్ప,మంతెన సునీల్,బత్తుల వినోద్, జన్ను అరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

కలిసిరాని నాయకులు...

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖ గురువారం చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్‌యాత్రకు తూర్పు నియోజకవర్గానికి చెందిన పిసిసి కార్యదర్శి మహ్మద్ అయూబ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బాషిపాక సదానందం, సీనియర్ నాయకులు గొల్లెన రవి, జన్ను రవి, జన్ను ఆదాం, గజ్జల లింగమూర్తి, తదితర నాయకులు యాత్రలో పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. గ్రూపులు వీడి అంతా కలిసికట్టుగా పనిచేయాలని జాతీయ, రాష్ట్ర నాయకత్వం ప్రయత్నిస్తుంటే తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు వర్గా లుగా విడిపోవడం ఎన్నికల్లో పార్టీని నష్టపరుస్తుందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. యాత్రకు సంబంధించి వారికిఆహ్వానం లేనందువల్లే పాల్గొనలేదని తెలుస్తుంది.

యువత క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

అరూరిగట్టుమల్లు ఫౌండేషన్ సెక్రెటరీ అరూరి విశాల్



నవతెలంగాణ-ఐనవోలు

అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రెటరీ ఆరూరి విశాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కేంద్రంలో డీసీపీ కరుణాకర్, మామునూర్ ఏసీపీ కపాకర్ తో కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విశాల్ మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచాలనే ఉద్దేశ్యంతో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భోజన వసతితో వందరోజులు ఉచితశిక్షణను 2018, 2022లలో సుమారు 4వేల ఉద్యోగార్థులకు అందించామన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రయివేట్ రంగాలలో కూడా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని అనేక సందర్భాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి రూ.1లక్ష, రెండవ బహుమతి రూ.50వేలతోపాటు సూపర్8కు అర్హత సాధించిన ప్రతీ టీంకు (ఫైనల్ కు అర్హత సాధించిన టీంలు మినహా)10వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఉస్మాన్ అలీ,నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, మునిగాల సమ్మయ్య,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్, దుప్పెల్లి కొమురయ్య,పల్లంకొండ సురేష్,అబ్బాస్ అలీ,గాదే అనిల్, రాఘవులు, మరుపట్ల నరేష్ ,గూబ అరుణ్ కుమార్, సర్పంచ్ జన్ను కుమార స్వామి,ఎంపీటీసీ కల్పన మధుకర్,ఆత్మ డైరెక్టర్లు దేవేందర్,పొన్నాల రాజు,ఉపసర్పంచ్ సతీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు పరమేష్ గౌడ్, తండా వెంకన్న ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధం పర్వతగిరి మండల అధ్యక్షులు నకిరకంటి రామ చందర్ పిలుపునిచ్చారు.మండల కేంద్రం లో గురువారం పాదయాత్ర పోస్టర్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు 51 జీవో వచ్చిన తర్వాత మల్టీ పర్పస్‌వర్కర్ విధానం పేరుతో కట్టు బానిసలు గా ఉదయం నుంచి సాయంత్రం వరకు పని గంటల నిమిత్తం లేకుండా నిర్విరామంగా పనిచేయుచు కుంటూ ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనాలు నోచుకోకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు.ఇచ్చే వేతనాలు కూడా నాలుగు నెలల నుండి ఆరు నెలల వరకు బకాయిపడ్డాయనిబకాయి వేతనాలువెంటనే చెల్లించాలని రాష్ట్రంలో అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాలు పెంచి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికు లకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12 నుండి 28 వరకు పాలకుర్తి నుంచి పట్నం వరకు పాదయాత్ర నిర్వ హిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని కోరారు. 51జీవో సవరణ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,అలాగే జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు మున్సిపల్ కార్మికుల వారికి ఇచ్చే విధంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని 2/94యాక్టును రద్దుచేయాలని కోరారు.

పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని అన్నారు. ఈ నెల 12న పాలకుర్తిలో ప్రారంభమయ్యే సభలో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిపి కార్మికుల సమస్యలపై తక్షణ పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మటి వెంకన్న ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు చెలకలపల్లి వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు సత్యం, కమిటీ సభ్యులు పసునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలకు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

4వ డివిజన్ హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఈ రోజు హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 4వ డివిజన్లో ములుగు రోడ్ అజారా హాస్పిటల్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా విష్కరణ చేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్జ్ షీట్‌ను, రాహుల్ గాంధీ గారి సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేరవేయడం జరిగింది. పెద్దమ్మ గడ్డ అభివద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి అభివద్ధికి నోచుకోని పెద్దమ్మగడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్లం ఏరి ఎలాంటి అభివద్ధి జరగడం లేదు . గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పన్నుల రూపంలో వసూలు చేసిన మన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం ఏందీ? మన డబ్బులను మనకు ఖర్చు పెట్టాలి. ఇక్కడి డబ్బును రాష్ట్ర ప్రభుత్వం తరలించుకు పోతుంటే బిఆర్ఎస్ నాయకులకు చీమునెత్తురు లేదా ఎందుకు అడ్డుకోవడం లేదు ? మూడు రోజులుగా నీళ్ళు రాక ప్రజలను నానా ఇబ్బంది పడుతున్నారు. ఇంకా మూడు రోజుల వరకు నీళ్ళు రావని అంటున్నారు.ధనవంతులు నీళ్ళు కొనుకొని తాగుతారు. మరి పేద ప్రజల సంగతేంటి? అధికారులు ముందస్తు సమీక్ష చేయకుండా నిర్ణయా లు ఎలా తీసుకుంటారు? ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో మీకు తెలుసా ?డివిజన్‌లోని వీధుల్లో అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్, ప్రధాన కూడలిలో డస్ట్ బిన్లు లేక వ్యర్థ పదార్థాలు రోడ్లపై వేయడం వల్ల పారిశ్యుద్ధ కార్మికులు వాటిని తరలించగా పోవడం వల్ల కాలనిలో దుర్గంధ భరితమైన వాసన వస్తున్న పట్టించుకోని ప్రజా ప్రతినిధులు గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎందుకు అభివృద్ధికి నోచుకోవడం లేదు.

వరంగల్ నగరం మూడు స్కీంలో ఎంపికైందని సెలెక్ట్ అయిందని స్వయానా సిఎం కెసిఆర్ ప్రకటిం చారు. ఎంఎల్ఏ లు వీళ్ళే రోడ్ల మీద పడి ధర్నాలు చేస్తున్నారు. వీరు పాలక పక్షంలో ఉన్నారా ? ప్రతిపక్షంలో ఉన్నారా? మీరు మీ సమస్యలే పరిష్కరించలేరు ఇక ప్రజా సమస్యలు ఎలా పరిష్కరించుతారు. మేధావులు, విద్యార్థులు, ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాషబోయిన శ్రీధర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్లు హన్మకొండ రాజేందర్, నసీం జహాన్ బాషబోయిన కుమార్‌యాదవ్, కొంటె సుకన్య, వినయ్, ప్రేమ్, రాజు, శివ ప్రసాద్, సాగర్ యాదవ్, మహమ్మద్ గౌసే, అశోక్, జిల్లామహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఎస్‌సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కడిపికొండ గ్రామం నందు ఇటీవల జరిగిన జిర్ర ప్రదీప్‌కుమార్ హత్య కేసులో నిందితులను గురువారం పోలీసుల అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ కడిపికొండకు చెందిన పెసర వినయ్ ఆర్థిక అవసరాల కొరకు జిర్ర ప్రదీప్ కుమార్ వద్ద నాలుగేళ్ల క్రితం రూ.5లక్షలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి డబ్బులు చెల్లించాలని అడగగా వినయ్ డబ్బులు ఇవ్వకుండా ప్రదీప్ కుమార్ ను ఇబ్బందులు పెడుతూ వాయిదాలు వేస్తూ రావడం జరిగింది. వారిఈరువురి మధ్య గొడవలు జరిగాయి. ఇట్టి విషయాలను మనసులో పెట్టుకొని ప్రదీప్ కుమార్ ను చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం వినయ్ అతని స్నేహితుడైన కాశబోయిన గోపికష్ణ సహాయంతో ఫిబ్రవరి 2న రాత్రి అయోధ్యపురం చర్చి వెనకాలకు ప్రదీప్ కుమార్ ను పిలిపించి మద్యం తాగించి గొడ్డలితో తల వెనుక భాగంలో నరికి చంపారు. అనంతరం అక్కడి నుండి పారిపోయి తిరుగుతూ డబ్బుల కొరకు వారి వద్ద ఉన్న మోటార్ సైకిల్ ను అమ్మడానికి వెళుతుండగా బట్టుపల్లి సెంటర్ వద్ద గురువారం మడికొండ పోలీసులు పట్టుకోవడం జరిగింది. వారి వద్ద మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్, గొడ్డలిని స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. ఆరువుగా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించలేక, ఇరువురి మధ్య జరుగుతున్న గొడవలను మనసులో పెట్టుకొని కక్ష సాధింపుతో ప్రదీప్ కుమార్, వినయ్, గోపి కలిసి హత్య చేసినట్లు తెలిపారు. సమావేశంలో సిఐ వేణు, ఎస్సైలు నర్సింగరావు, దివ్య, ఏఎస్ఐ చంద్రమౌళి సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ శివారు ముంజాలకుంట తండాలో గురువారం జాటోత్ సురేష్ (23)అనే యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మతి చెందాడు. మతునికి వారంరోజుల క్రితం కుటుంబ పెద్దలు వివాహం జరిపించడానికి నిశ్చయించగా ఎంగేజ్‌మెంట్ అయినట్లు స్థానికులు చెప్పారు.

13న జాతీయ రహదారి దిగ్బంధం

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ మాట్లాడుతూ. ఈనెల13న విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో మాదిగల ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదిస్తామని చెప్పి 9ఏళ్లు కావస్తున్న నేటికీ అమలు చేయకపోవడంతో మాదిగలు ఉపకులాలు అంతా కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ దిగ్బంధనాన్ని అందరూ ఐకమత్యంతో కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ మాదిగ, గోవింద్ కుమార్, తిరుపతి, మైపాల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు వసతులు కల్పించడంలో విఫలం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ దర్గాలో నిర్వహిస్తున్న ఉర్సుఉత్సవాల్లో భక్తులకు తగిన మౌళిక సదుపాయాలు కల్పించడంలో దర్గానిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉర్సు ఉత్సవాలు ఒక పార్టీ కార్యక్రమంగా వక్ఫ్‌బోర్డ్ అధికారులు నిర్వహించారన్నారు.దర్గాలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలకు వక్ఫ్ బోర్డ్ నుంచి సుమారు రూ.7లక్షల నుంచి 8 లక్షలు మంజూరు కాగా తూతూ మంత్రంగా ఉత్సవాలను నిర్వహించి చేతులు దులుపుకున్నారన్నారు. అధికార పార్టీ నాయకు ల ఫ్లెక్సీలకు, వాళ్ల దావతులకు ఇష్టానుసారంగా డబ్బులు ఖర్చు పెట్టారని ఆరో పించారు. దర్గా నిర్వాహకులు, సిబ్బంది ఉర్సు ఉత్సవాల నిర్వహణ పేరుతో బోర్డునుంచి వచ్చిన డబ్బులను వాళ్ల జేబులు నింపుకున్నారన్నారు. దర్గాకు టెండర్ రాకుండా ఇన్స్పెక్టర్ బోర్డుకు తప్పుడు సూచనలు చేస్తున్నాడన్నారు. ఈ సమావే శంలో పిన్నింటి అనిల్‌రావు, గొడుగు బిక్షపతి, కంటెం సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయం : ఎంపీపీ

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని లాదెళ్లలో రూ.20 లక్షలతో చేపట్టిన మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను ఎంపీపీ కాగితాల శంకర్ గురువారము క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో ప్రతిగ్రామంలో మహిళాసమాఖ్యభవనాలు నిర్మిస్తున్నారని తెలిపారు .రాష్ట్ర బడ్జెట్లో సీఎం కేసీఆర్ మహిళలకు సముచిత స్థానాన్ని కల్పించడమే కాకుండా నిధులను కేటాయించారని చెప్పారు. మహిళల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక అభివద్ధిని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు హింగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు రవీందర్‌కు సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వరంగల్ జిల్లా శంభునిపేట ప్రభుత్వఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు,రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఆడేపు రవీందర్ ఒక్కరోజు సాంఘిక శాస్త్రం ఎక్స్టెన్షన్ క్లాస్ లో 8 పీరియడ్స్‌లో 21 అభ్యాసాల పై కీలక అంశాలపై వివరణ,15 సెకండ్లలోనే భారతదేశ పటము,30 సెకండ్లలోనే ప్రపంచ పటం గీయడం ఎలాగో నేర్పించారు.అలాగే విద్యాప్రమాణా లకు అనుగుణంగా జవాబులు రాయడం,వివరించిన తీరు విద్యార్థులను ఎంతో ఆకట్టుకుందని పాఠశాల ప్రిన్సిపాల్ సమ్మయ్య సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్రం ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ సంగని మల్లేశ్వర్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-వరంగల్

కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగా ధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాల యం జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ విభాగం నుండి డాక్టరేట్ ప్రకటించారు. ప్రముఖ జర్నలిజం విద్యావేత్త ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో సుపరిపాలనలో మీడియా పాత్ర ఎ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. గతంలో కాకతీయ విశ్వవి ద్యాలయం నుండి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పీహెచ్‌డీ పొందిన విషయం విధితమే.ఉస్మానియా విశ్వవి ద్యాల యం నుండి జర్నలిజం విభాగంలో పీహెచ్ డీ పొందడంతో ఆయన అకడ మిక్ రంగంలో రెండు పీహెచ్‌డీలు సాధించిన ఒకఅరుదైన ఘనతను సొంతం చేసుకు న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేశ్వర్ తన జర్నలిజం పీహెచ్‌డీ గైడ్ ప్రొఫె సర్ పీఎల్ విశ్వేశ్వరరావు, జర్నలిజంవిభాగపు ఆచార్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నల్లబెల్లి ఎస్ఐపై సస్పెన్షన్ వేటు



నల్లబెల్లి : మండలంలోని పోలీస్ స్టేషన్లో సంవత్సరం పైగా ఎస్సైగా విధులు నిర్వహించిన నార్లపురం రాజారాం పై సస్పెన్షన్ వేటు పడింది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ ఆఫీసర్ విధులు నిర్వర్తించిన ఎస్సై పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశారు. అవినీతి ఆరోపణలపై సిపి ఏవి రంగనాథ్ విచారణ చేపట్టి అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో గురువారం ఎస్సైని సస్పెండ్ చేస్తూ సిపి ఉత్తర్వులు జారీ చేశారు.

హమాలీలకు సమగ్ర చట్టం చేయాలి

ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది ఉన్న హమాలీ కార్మికులకు వేతన భద్రతతో కూడిన సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తొర్రూర్ నుండి తరలిన కార్మికులతో ఆయన మాట్లాడారు. 2008 అర్జున్ సేన్ నివేదిక ప్రకారం కార్మికుల స్థితిగతులు పరిశీలించి 15 రూల్స్ రూపొందించడం జరిగిందన్నారు. 2014లో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ అంటూ హమాలీలను, ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.హమాలీల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఉన్న వాటిని అమలు చేసే చిత్తశుద్ధి పాలకులకు లేకపోవడం అన్యాయం అన్నారు. పెరిగిన ధరలను దష్టిలో ఉంచుకొని హమాలీలకు ఉపాధి భద్రతతో కూడిన సమగ్ర చట్టం కావాలని పోరాడుతున్న పాలకులు దొంగ నిద్ర నటిస్తున్నారని ఆరోపించారు. ఇల్లు లేని ప్రతి హామాలికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని,పిఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ ఫండ్ అమలు చేయాలని, యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని ఆయన కోరారు. గురువారం హైదరాబాదులోని లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

కార్మికులు తమ మీద జరుగుతున్న శ్రమ దోపిడిని చైతన్యతంగా ఆలోచించి సంఘటితంగా ఉద్యమించినప్పుడే శ్రమకుదగ్గ ఫలితం దక్కుతుందని అన్నారు. పెట్టుబడిదారులకు, బహుళ జాతి కంపెనీలకు లక్షల కోట్లు సబ్సిడీలు రుణ మాఫీలు చేస్తున్న పాలకులకు రెక్కలు ముక్కలు చేసుకొని రక్తాన్ని చెమటగా మార్చుకుంటున్న కార్మికులకు ఎందుకు సహాయం చేయటంలేదని రవి ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు భూక్యా బాలు, మంగళపల్లి సాయిలు,అనిల్,ఉపేందర్, కొమురయ్య శీను, నగేష్, వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంక్షేమమే 'పీఆర్టీయు' ధ్యేయం

మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పీఆర్టీయు ముందుకెళుతుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు గొట్టిము క్కుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో సంఘం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి పీఆర్టీయు పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయుతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్నో జీవోలను సాధించామని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, గుణాత్మకమైన విద్యను అందించడంలో పీఆర్టీయు కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయుడు చెన్నోజు విజయ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు సోమయ్య, ప్రభాకర్ రెడ్డి, యాకూబ్ పాషా, అంజయ్య, సురేష్ కుమార్, రవి, రాజేష్ కుమార్, శ్రీధర్, కవిరాజు, రాజలింగం హైమ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయవద్దు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో టిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం నుండి ర్యాలీగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్లో మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ధర్నా కార్యక్రమం నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహ నం చేశారు .ఈ సందర్భంగా కేసముద్రం ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండిస్తూ తస్మా జాగ్రత్త రేవంత్ రెడ్డి తెలంగాణలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అంటూ నీ పని నీ యాత్ర ఏందో నువ్వు నడుచుకో కానీ ప్రజాస్వామ్యం పద్ధతిలో మాట్లాడు కాని వ్యక్తిగతంగా మాట్లాడితే బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఊకోరని హెచ్చరించారు అంతేకాకుండా పరిపాలన చూసి ఓర్వలేకనే వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని ఖబర్దార్ రేవంత్ రెడ్డి తస్మా జాగ్రత్త అని సూచనలు చేశారు. పాదయాత్ర ఎలాంటి సమస్యలు సృష్టించకుండా నడుచుకోకానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే పాదయాత్ర ఆగిపోతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల రైతు కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్. వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-గార్ల

మండలంలోని గోపాలపురంకు చెందిన వడ్డెపూడి మంగమ్మ ఇటీవల గుండె పోటుతో మరణించగా మతురాలి కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ అధ్వర్యంలో గురువారం రూ.20 వేలు అందించారు. మంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆర్థిక సహాయం అందజేసినవారిలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు టి.నవీన్, జి.గణేష్, జె.మహేష్, ఐ.నాగరాజు, సిహెచ్ గణేష్, జి.అశోక్, ఐ.శంకర్, జి.రమేష్, వై.శ్రీను,డి.జనార్థన్, డి.రామారావు, ఐ.గోవింద్ ఉన్నారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి



నవతెలంగాణ-గార్ల

పాకాల చెక్‌డ్యాంకు శ్రీ రాంసాగర్ నీటిని విడుదల చేసి పంటలు ఎండి పోకుండ చూడాలని సిపిఐ రాష్ట్ర సమి తి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పాకాల ఏటి కి శ్రీ రాం సాగర్ నీటి ని విడుదల చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో పాకాల చెక్ డ్యాం పై రైతులతో కలిసి గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల ఏటిలో నీటి నిల్వలు రోజు రోజుకూ అడుగంటి పోవడంతో పాకాల యేటి పరివాహక ప్రాంతాల్లో యాసంగి వరి,ఇతర అరుతడి పంటలు ఎండిపోయే దశకి చేరుకున్నాయని అన్నారు. ఫిబ్రవరి నెలలోనే నీటి మట్టం పూర్తిగా తగ్గుముఖం పట్టిందని వేలాది రూపా యల పెట్టుబడి పెట్టి సేద్యం చేస్తున్న రైతాంగం నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు.పాకాల యేటి పరివాహక ప్రాంతంలో సుమారు మూడువేల ఎకరాల్లో రైతులు వరి పంటని సాగు చేస్తున్నారని వరి పంటలు పూర్తిగా ఎండిపోక ముందే శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న,నాయకులు మాగం లోకేష్,నాగేష్, సుధాకర్‌రెడ్డి,రమేష్,సైదులు,భద్రు, యశ్వంత్,భరత్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు విచారకరం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబాబాద్

రేవంత్ రెడ్డి పాదయాత్రలో వారు ఎం చేస్తారో చెప్పుకోవాలి కానీ ఇష్టమచ్చినట్టు మాట్లాడడం బాధాకరంగా ఉందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడినట్టుగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మానుకోటలో ఒక ప్రకటన విడుదల చేశారు. మానుకోటలో యాత్ర నిర్వహించిన రేవంత్ రెడ్డి తన పైన పార్టీ పైన కెసిఆర్ పైన అసత్యాలు మాట్లాడడం ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి బతికేందో ప్రజలకు తెలుసు అని కనీసం క్యారెక్టర్ లేదు నైతిక విలువ లేకుండా ఎలా రాజకీయాలు చేస్తున్న అని ప్రశ్నించారు. ప్రగతి భవన్ పేల్చాలన్న రేవంత్ రెడ్డి నక్సలైటా ? రౌడియా ? అని ప్రశ్నించారు. ప్రజల అభివృద్ధి వేదిక తెలంగాణ సంక్షేమ భవన్ ప్రగతి భవన్ ను కూల్చాలని అనడం సంఘ విద్రోహమేనని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. నేనువద్దంటే మానుకోట టిఆర్ఎస్ కార్యకర్తలు ఆగారు అని లేదంటే పరిస్థితి వేరే లాగా ఉండేదని హెచ్చరించారు. మానుకోట రాళ్ళ రుచి తెలుసుకో అని నీకు అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలికారు. సంస్కారంలేని వ్యక్తి రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై ఇష్టానుసారం మాట్లాడితే తెలంగాణ సమాజం సహించదన్నారు. ఈ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలు చేసింది అని గతంలో మమ్మల్ని ఎవరు పట్టించుకోలేదు... అని అన్నారు పరిపాలన సౌలభ్యం ప్రజల సౌకర్యార్థం జిల్లాల అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన బాగుండాలని ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, సచివాలయం, ఎన్నో నూతన భవనాలు తెలంగాణ ప్రభుత్వంపై అవాహకులు చవాకులు మాట్లాడితే ప్రజలు సహించరన్నారు. పాదయాత్ర చేసేటప్పుడు సీఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి కనిపించలేదా? ప్రశ్నించారు. మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాలను సుస్థిర అభివృద్ధి చేసిన దశ్యాలు రేవంత్ కు కనిపించలేదా? లేక అభివద్ధిపై మాట్లాడే ధైర్యం రేవంత్ కు లేదా అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మూలంగానే కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుంది... అన్నారు. ఇలానే ఇష్టమచ్చినట్టు మాట్లాడితే మానుకోట పవర్ చూపిస్తాం... అని మళ్లీ మానుకోటలో అడుగు పెట్టనీయమని హెచ్చరించారు. తాటాకు చప్పులకు భయపడే వాన్ని కాదు, కేసీఆర్ నాటిన మొక్క ఈ శంకర్ నాయక్.. అని అన్నారు. నైతిక హక్కు లేని నువ్వు పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన రోజు నుండి మీ పార్టీ పెద్దలను సమన్వయం చేసుకోలేని అసమర్థుడివి నువ్వా మా గురించి మాట్లాడేది అని ఎద్దేవా చేశారు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని అది రేవంత్ రెడ్డి స్వయంకతాపరాధమని వ్యంగ్యంగా అన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని నైతిక విలువలతో అభివద్ధి లక్ష్యంగా అడుగులు వేయాలని సూచించారు.

తుమ్మ సత్తిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం : సీపీఎం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

డోర్నకల్ మండల పెరుమాండ్ల సంకీస గ్రామంలో తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో తుమ్మ సత్తిరెడ్డి ద్వితీయ వర్ధంతి సభ బొబ్బవెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా స్థూపం వద్ద సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టివెంకన్న అంగోత్ వెంకన్నలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థూపంవద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతాంగసమస్యలపై అనేక ఉద్యమాలలో పాల్గొనేవారని గ్రామంలో ప్రతి సమస్యలో జోక్యం చేసుకొని వారి సమస్యల కొరకు పోరాడి సాధించేవారని,వారి తుది శ్వాస వరకు ఎర్రజెండా విడకుండా పెదలపక్షణ నిలబడ్డారని కొనియాడారు. సత్తిరెడ్డివారసత్వ వారసుడిగా తన చిన్న కుమారుడిని తుమ్మ విష్ణువర్ధన్ రెడ్డిని ఖమ్మం జిల్లాలో సీపీఎం పార్టీ ఉద్యమానికి పూర్తికాలం కార్యకర్తగా త్యాగం చేసిన గొప్ప మనసున్న వాడిగా కొనియాడారు. ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పెరుమాండ్ల సంకీస కమ్యూనిస్టు ఉద్యమ తుమ్మశేషయ్య వారసత్వాన్ని తీసుకపోతానని తండ్రి స్థూపం సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గండు రవి మండల నాయకులు రామగానీ మారుకొండయ్యా గ్రామకమిటీ సభ్యులు దోమల శ్రీను, సోమనబోయిన శ్రీను, దోమల కిరణ్, ఐలపంగి వెంకటనారాయణ, పొగుల వెంకటప్పయ్య, చెరుకూరి చిన్నోడు, రామగాని రాములు, రావుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం : ఎంపీ కవిత



నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోటలో నాకు.. వంద ఎకరాలు కాదు.. వంద గజాలు ఉన్నట్లు నిరూపించాలి.. భూ కబ్జాలు చేసినట్టు నిరూపిస్తే రాజకీయసన్యాసం చేస్తానని లేదంటే మానుకోట అంబేద్కర్ సెంటర్లో రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాస్తాడా అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు రేవంత్‌రెడ్డి మానుకోటలో చేసిన వ్యాఖ్యలపై ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన మహిళా ప్రజాప్రతినిధి అంటే అంత చులకనా.. ఏం..ఆరోపించినా చెల్లుబాటవుతుందనే గర్వమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే కర్రు కాల్చి మూతిమీద వాతపెడతానని హెచ్చరించారు.

రేవంతా.. నువ్వెంత..! నీ..బతుకెంత.. మహనీయుడు కేసీఆర్ గురించి మాట్లాడే స్థాయి నీకు లేదు అని ఎద్దేవా చేశారు. రేవంత్...నువ్వు ఏదో.. ఊహించుకొని వస్తే నిన్ను..నీపార్టీని.. పట్టించుకునే ప్రజలు లేకపోవడంతో.. పిచ్చెక్కి మొరుగుతున్నావని వ్యంగంగా అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి జాగ్రత్త పడాలని ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఏది పడితే అది వాగ వాగవద్దు అని .. ప్రజలు అసహ్యించుకుంటారు. అని ఎద్దేవా చేశారు .. దొంగే.. దొంగ..దొంగ అన్నట్లు.. నువ్వు మరి ఎక్కువ చేస్తే ప్రజలు తరిమికొట్టే ప్రమాదం కూడా ఉంది జాగ్రత్త అని హెచ్చరించారు.

జీపీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో గురువారం కేసముద్రంస్టేషన్‌లోని గాంధీ సెంటర్లో జాటోత్ మంగీలాల్, బిర్రు కనక లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్ర ను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను కేంద్ర ,బిజెపి ప్రభుత్వం రదుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడల వల్ల గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తింపకుండా కుట్ర పన్నింది అని అన్నారు .ఎంతో కాలం నుండి కనీస వేతనం నెలకు రూ. 26000 లు నిర్ణయించా లని కార్మిక సంఘాలు పోరాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజుకు 175 రూపాయలు నెలకు 4,628 రూపాయలుగా కనీస వేతనం నిర్ణయించింది ఈ వేతనంతో కార్మికుల పూట గడవడం కష్టతరమని అన్నారు.

పీఎఫ్ , ఈ ఎస్ ఐ తదితర కార్మిక చట్టాలు ,సంక్షేమానికి నోచుకోని దుస్థితికి కార్మికులు ఆమడ దూరం నెట్టి వేయబడ్డారని అన్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది లో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన పేదలు ఉన్నారని గుర్తుచేశారు. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని సుదీర్ఘకాలంపాటు పోరాటం చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదిక లేకుండా కార్మికులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 51 ని విడుదల చేసి 500 జనాభాకు ఒక కార్మికుడు చొప్పున లెక్కించి నెలకు రూపాయలు 8,500 గా నిర్ణయించింది అని అన్నారు. ఈ 8 ,500 రూపాయలు కూడా నెల నెల కార్మికులకు చెల్లించకుండా గత నాలుగు నెలల నుండి జీతాలు లేక గ్రామపంచాయతీ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ,బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి, జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుద్ధ కార్మికులకు. 15,600./లు కారోబార్ ,బిల్ కలెక్టర్ కు 19,500/లు ,కంప్యూటర్ ఆపరేటర్లకు22,750/ల వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి, గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని .పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇళ్లస్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల 50 వేలు ఆర్థిక సాయం అందించాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న పాలకుర్తి, జనగామ జిల్లా నుండి ప్రారంభం కానున్న గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చుంచు కొమురయ్య, శ్రావణ్ ,ఎండి అక్బర్ ,దుర్గం వెంకన్న ,దైద తిరుపతయ్య ,ఈదుల ప్రభాకర్, ప్రశాంత్ ,దుర్గం ఏసు ,లలిత ,ఎం సత్తమ్మ కే కవిత , సుమలత ,ఠాగూర్ దేవయ్య ,సురేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా సీసీ రోడ్డు పనులు

నాణ్యత ప్రమాణాలు పాటించని దుస్థితి - చూసి చూడనట్లు వుంటున్న అధికారులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 14వ డివిజన్ ఏనుమాముల గ్రామ పంచాయతీ నుండి ముసలమ్మ కుంట ఇందిరమ్మ నగర్ వరకు ఇటీవల వేసినా రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో సిసి రోడ్లు మూన్నాళ్ళకే పెచ్చులూడిపోతున్నాయి. సంవత్సరం క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ ఇంతవరకు అసంపూర్తి పనులతో దర్శనమిస్తున్నాయి. గతంలో రోడ్డు వెడల్పు విషయంలో ఘర్షణల పడ్డ సంఘటనలు లేకపోలేదు. ఈ సీసీ రోడ్డు రూ.1.5 కోట్ల అంచనా తో సంవత్సరం క్రితం కాంట్రా క్టర్ శ్రీనివాస్ రెడ్డి కి టెండర్ వచ్చింది. సంవత్సరం నుండి ఆ పనులు జాప్యం అవుతున్నాయి. ఇది ఇలా ఉంటే రోడ్డుకిరువైపులా ఉన్న ప్రైవేటు స్థలా ల నుండి సుమారుగా మీటర్ లోతు మట్టిని తవ్వి రోడ్డుకు పోస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . కోట్ల రూపా యలు వెచ్చించిన సిసి రోడ్ డ్రైనేజ్ పనులలో నాణ్యత పాటించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో కూడా రోడ్డు కిరువై పులా ఉన్న ప్రైవేటు స్థలాల నుండి మట్టిని తవ్వి పోయవద్దు అని అడ్డుపడిన సంఘటనలు లేకపోలేదు. ఎక్కువ మొత్తంలో డబ్బులను దండుకునేందుకు నాసిరకం సిసి రోడ్ డ్రైనేజీల నిర్మాణ పనులు చేసి ఓ కాంట్రాక్టర్ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు నుండి విమర్శలు వినవస్తున్నాయి .ఏదేమై నాప్పటికీ ఇప్పటికైనా సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై బల్దియ అధికారులు చర్యలు తీసు కుంటారో లేదో వేచి చూడాల్సిందే!

నాణ్యత ప్రమాణాలు పాటించాలి : పెనుకుల సాంబయ్య



ఎనుమాముల నుండి ముసలమ్మ కుంట ఇందిరమ్మ కాలని వరకు సీ సీ రోడ్, డ్రైనేజ్ పనులలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు.పట్టుమని తట్టెడు మట్టి కూడా బయటి నుండి తెచ్చి రోడ్డు కిరువైపుల పోయాలేదు. రోడ్డు కిరువైపుల ఉన్న ప్రైవేట్ స్థలాలో ని మట్టి నీ లోతుగా తవ్వి సీ సీ రోడ్ కిరువైపుల పోస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్ల ప్రజాధనం వధా అవుతుంది. ఇప్పటికైన అధికారులు ప్రత్యేక దష్టి కేంద్రీకరించి నాణ్యత మైన సీ సీ రోడ్, డ్రైనేజ్ పనులు పూర్తి చేయాలి.

అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తిమండల కేంద్ర లో 1986-87 పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ శశాంక గురువారం ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రాచీన ఆనవాళ్లతో చరిత్ర గల ఇనుగుర్తి దాతల సహకారంతో అభివద్ధి పథంలో వేగంగా దూసుకుపోతున్న దన్నారు.అమ్మా నాన్న ఫౌండేషన్ అల్పాహారం అందించడం, వద్దిరాజు కుటుంబీకులు గ్రామాభివద్ధి కి కషి చేయడం, ఒరుగంటి నర్సయ్య కుమారులు, పూర్వ విద్యార్థుల దాతల సహకారంతో దినదినాభి వద్ధిచెందుతున్న ఇనుగుర్తి ఐక్యతకు నిదర్శనమన్నారు. క్రీడలకు ఈప్రాంతం ఆసక్తి చూపుతున్నందున విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉత్తమ ఫలితాలతో అత్యున్నత స్థానం చేరుకోవాలన్నారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భావి భవిష్యత్తు కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు. మనఊరు-మనబడి అభివృద్ధి పనుల క్రింద సుమారు 70లక్షల మంజూరు పనులు ఇనుగుర్తికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థులు సహకరించి పనులు వేగవంతం గా చేయించాలన్నారు.వేయింగ్ మిషన్ లు అందించిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎనిమియా లోపం లేకుండా కషిచేయాలన్నారు. గత సంవత్సరం విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్ గా నిలిచిన భూక్య అనిల్, చిన్నల స్రవంతి లను అభినందించి బహుమతులు అందించారు. వీటితో పాటు నూతనంగా ఏర్పాటుచేసిన తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నర్మద, సిడిపిఓ డెబోరా, వద్దిరాజు దేవేందర్, పింగళి రజిత, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపిటిసి రజని కుమార్, కిషన్, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరెడ్డి, సాంబయ్య, తహశీల్దార్ ఆబిద్ అలీ, ఎంపిడిఓ రవీందర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలి



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించే ముందు మరోసారి టెట్ పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తొర్రూరులో టెట్ అభ్యర్థుల సమక్షంలో పవన్ కుమార్ మాట్లాడుతూ గతంలో జూన్ 12 న టెట్ పరీక్ష, అదేరోజు ఆర్ ఆర్ బి రెండు పరీక్షలు ఒకే రోజు ఉండటం వలన దాదాపుగా రెండు లక్షల మంది అభ్యర్థులు టెట్ పరీక్ష రాయలేక పోయారనారు. జూన్ 12 న నిర్వహించిన టెట్ పరీక్షలో రెండు లక్షల మంది అభ్యర్థులు అర్హత సాధించలేక పోయారని, నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల అనంతరం డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామని చెప్పడం వలన దాదాపుగా 6 లక్షల మంది టెట్ అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉన్నందునారు. వారి భవిషత్తును దష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో టెట్ అభ్యర్థులు, వెంకన్న, సురేష్, హరీష్, యుగేందర్ రెడ్డి, అనిల్, రవి, నాగన్న, బొబ్బిలి, అమత, రాణి,శోభ, రాధ, రవళి, రచన, రజిని తదితరులు పాల్గొన్నారు.

15 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలకు తత్కాల్ ఫీజు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఏప్రిల్ లో జరగబోయే ఎస్ ఎస్ సి ఎగ్జామినేషన్ ఫీజును తాత్కాల్ పద్ధతిలో పరీక్ష ఫీజు తోపాటు అపరాధ రుసుము వెయ్యి రూపాయలు తో 15 వ తేదీ వరకు ఫీజు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ ఏసీజీ ఈ మందుల శ్రీరాములు సూచించారు ఈ ఫీజులను ప్రధానోపాధ్యాయులు 16 ఫిబ్రవరి 2003న ట్రేజరీ / బ్యాంకులో చెల్లించవలెను అనే 17 ఫిబ్రవరి 2023 నా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించవలెను అని తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఇతర వివరాలకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని శ్రీరాములు సూచించారు.

ధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 10,11 తేదిలలో హైదరాబాద్‌లో ని సుందరయ్య పార్క్ వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఐకెపి యూనియన్ మండల నాయకులు కె.శోభ రాణి,వినోద లు కోరారు. గ్రామ దీపిక ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఐకెపి వివోఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) అనుబంధం అధ్వర్యంలో గురువారం ఎ పి యం డి. సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం 1998 - 2014 వరకు వివోఏలతో వెట్టి చాకిరీ చేయించుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చు కుండా కాలయాపన చేశారని ఆవేదన వెలిబుచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లోనై వివోఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తుందని ఇన్ని సంవత్సరాలుగా ఎదురుచూసినా ఫలితం లేకుండా పోయిందని అనేకసార్లు సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. అతి తక్కువ వేతనంతో 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే టట్లు చేస్తున్న వివో ఏ లను పట్టించుకోవట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ ధర్నా లో గ్రామ దీపిక లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు లక్ష్మి, ఉమా, శారద,టి.రమా, సురేష్, సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలలో కల్యాణ లక్ష్మి వచ్చిన వారికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు అదేవిధంగా ప్రతి గ్రామంలోని పేదలకు మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రమోహన్, జడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదల అవసరాలను గుర్తించి ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల అవసరాలను తెలుసు కొని కాలానుగుణంగా మహబూ బాద్ ఎమ్మెల్యే పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అంతేకాకుండా నిరుపేదలకు కూడా చలి దుప్పట్లను పంపిణీ చేసిన ఘనత మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దక్కిందన్నారు. బిఆర్ఎస్ ను కూడా బలపరిచి మరోసారి పరిపాలన అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ ,కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్, ఎంపీటీసీలు సట్ల వెంకన్న, ఆగే మంజుల- వెంకన్న ,కేసముద్రం మండల రైతు కోఆర్డినేటర్ దామర కొండ ప్రవీణ్ కుమార్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-దేవరుప్పుల

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలను మార్గం ప్రేమలత ప్రభాకర్ మెమోరియల్ ట్రస్ట్ హన్మకొండ వారి సహకారంతో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలకు 9 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేవరుప్పుల ఉన్నత పాఠశాల విద్యార్థులు బి. కృతిక, జె. దీపిక, ఎస్. శ్రీతేజ, శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు ఎన్.మనీషా, టి. హాసిని, ఏ.అక్షయ లకు మెమొంటోలు అందించారు. వీరందరిని జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేందుకు లయన్ మార్గం ప్రేమలత ప్రభాకర్ మెమోరియల్ ట్రస్ట్ హన్మకొండ వారు పూర్తి బాధ్యత తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా, లయన్ డాక్టర్ భయ్యా సాంబమూర్తి, లయన్ మార్గం ప్రభాకర్, సీనియర్ పాత్రికేయులు ఉప్పల రమేష్ శర్మ, శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ, దేవరుప్పుల లైన్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామ్ చంద్రారెడ్డి, కోశాధికారి గోలి పెద్ద ఉప్పల్ రెడ్డి, కన్వీనర్ మర్రి పట్టాభి రామిరెడ్డి, సభ్యులు భూత్కూరి అశోక్ రెడ్డి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేయాలి

అసెంబ్లీ సమావేశంలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహాదేవపూర్/మల్హర్‌రావు

"ధరణి రైతులకు శాపంగా మారుతోంది. సమస్యల పరిష్కారం జాప్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ధరణి లోపల వల్ల హత్యలు ఘర్షణలు జరుగుతున్నాయి. ధరణిలో లోపాలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించాలి. కొందరి ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రైతులు గందరగోళంలో ఉన్నారు. ధరణిని రద్దు చేయాలనేది మా ఆలోచన. 5 లక్షల మంది మీ సేవ ఆన్లైన్ అప్లికేషన్లు పెండింగ్ ఉన్నాయి. గత అసెంబ్లీ సమావేశంలో కూడా చెప్పడం జరిగింది మా ప్రాంతంలోని గంగారం గ్రామంలో మా దళిత సోదరులకు సంబంధించిన భూమిని అసైన్డ్ ల్యాండ్ ని ఈరోజు అక్కడా హరితహారం కు సంబంధించి ల్యాండ్ తీసుకోవడం మాట వాస్తవం. ప్రభుత్వం బీసీ సంక్షేమానికి రూ.6,000 కోట్లు ఖర్చు పెడతామని అన్నారని గుర్తు చేశారు. ఇందు కోసం రూపాయలు 20,000 కోట్లు మేరకు సవరణ చేయాలని కోరుతున్నాను. ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఫెడరేషన్ బలోపేతం కోసం నిధులు మంజూరు చేయాలి. ఇందుకోసం రూ.20,000 కోట్ల మేరకు సవరణ చేయాలి. పోడు భూముల సమస్య త్వరగా పరిష్కారం చేయాలి. మహాదేవ్ పూర్ మండల కేంద్రములో ఐటీడీఏను ఏర్పాటు చేయాలి. మైనారిటీ స్కూల్ లో , కంప్యూటర్స్ లో , సంక్షేమ విభాగాల్లో



పనిచేస్తున్న , అవుట్సోర్సింగ్ విభాగాల్లో పనిచేస్తున్న అనేకమంది రెగ్యులరైజ్ చేయాలి. అంబెడ్కర్ గారి విగ్రహం తీసివేసిన వారిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అంబేడ్కర్ గారి విగ్రహాన్ని పంజాగుట్టలో పెట్టాలి. మైనార్టీ వెల్ఫేర్ సంబంధించి ఈ రోజు 12 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ,నాలుగు శాతం రిజర్వేషన్ ప్రక్రియ భాగంలో ఆనాడు సుప్రీం కోర్టులో ఉన్న అంశం ఈరోజు వరకు కూడా నాలుగు శాతం వరకు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో మొదలుపెట్టిన రిజర్వేషన్ ప్రక్రియను 12 శాతం రిజర్వేషన్ చేస్తామని చెప్పారు. అది ఇంకా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉంది. కొత్త రేషన్ కార్డ్స్ అర్హులైన నిరుపేదలకు ఇచ్చే కార్యక్రమం చేయాలి. కొత్తగా పెళ్లి చేసుకున్నవారు కుటుంబంలో మరొకరు జన్మిస్తే వారి పేర్లను యధావిధిగా రేషన్ కార్డులో నమోదు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. రాష్ట్రంలో 8 లక్షల మంది అప్లికేషన్స్ పెండింగ్ లో ఉన్నాయి. రేషన్ షాప్ లో కేవలం బియ్యం మాత్రమే దొరుకుతావుంది రేషన్ షాపు బియ్యం షాప్ గా అయిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అమ్మ హస్తం పేరిట తొమ్మిది వస్తువులను 185 రూపాయలకే ఇచ్చి ఆనాడు పెరిగిన ధరలకు సంబంధించి ఈ పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలని అమ్మ హస్తం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ విధంగా పేద ప్రజలకు కార్యక్రమం చేపట్టి నిత్యవసర సరుకులు ఇవ్వాలని కోరుతున్నాను. మా మంథని నియోజకవర్గం ప్రాంతంలో ఇసుకరవణ వల్ల రోడ్లన్నీ చెడిపోవడం జరిగింది. ప్రత్యేక నిధులు ఇవ్వాలని, మా ప్రాంతానికి డీఎంఎఫ్‌టీ నిధులు ఇవ్వకుండా వేరొక ప్రాంతానికి ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. మున్నూరు కాపు సంబంధించి అనేక రోజులుగా ఒక డిమాండ్ ఉంది మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వాలి. వారికి సంబంధించిన స్థలం కూడా ఏర్పాటు చేయాల. ఆత్మగౌరవ భవనాన్ని, దానికి తోడు ప్రతి జిల్లాలో కూడ మీరు ఏర్పాటు చేస్తున్న విద్యార్థులకు భవన వసతులు కల్పించాలి." అని అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కోరారు.

పేదవాడికి ఉచిత వైద్యం అందించడమే కేసీఆర్ సంకల్పం

జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి

నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయప్రతినిధి

ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని జెడ్పీ చైర్మన్, భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. చిల్పూర్ మండలంలో చిన్న పెండ్యాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య , ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు శిబిర ఏర్పాట్లను పరిశీలించారు. సర్పంచ్ మామిడాల లింగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తెచ్చారని అన్నారు. వైద్యవృత్తిలో పనిచేసే మనందరికీ మానవత్వం, సామాజిక బాధ్యత



ఉండాలని సూచించారు. కరోనా కష్టకాలంలో వైద్య వృత్తిలో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేశారని వారి సేవలను కొనియాడారు. తొలి విడతలో 2018 ఆగస్టు 15నుంచి, 2019 మార్చి 31వరకు, 9887గ్రామాల్లో నిర్వహించబడి 9887 గ్రామాల్లో 1,54,71,769 మందికి కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. 54 లక్షల మందికి అద్దాలు ఇవ్వడమేగాక, కార్పొరేట్ ఆసుపత్రుల్లో కంటి ఆపరేషన్లు జరిగాయన్నారు. కంటి వెలుగు మరోమారుతో 100 పని దినాలలో పూర్తి చేయాలనే లక్ష్యంతో, కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేయాలని లక్ష్యంతో రెండో విడత విజయవంతంగా అమలు అవుతుందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా కంటి వెలుగులో సూచించారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతుబంధు, రైతు భీమా, దళిత బంధు, కంటి వెలుగు పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని దేశ ప్రజలు కోరుతున్నారన్నారు. కంటి వెలుగుతో గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. 18ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి తాళ్లపల్లి ఉమా సమ్మయ్య, నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్, రైతు కో ఆర్డినేటర్ జనగాం యాదగిరి, వైద్యులు మౌనిక, రాజమౌళి, హెచ్ ఈ ఓ బుచ్చిరెడ్డి, ఎఎన్ఎం సునీత, సుమలత, శ్రీలత, స్వప్న ప్రవలిక, తదితరులు పాల్గొన్నారు.